క్లుప్తంగా

పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధా

అట్లూరు : మండల పరిధిలోని రెడ్డిపల్లిలో వెలసిన పోలేరమ్మ, పోతురాజు సమేత ఆలయంలో బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా సోమవారం పూజలు నిర్వహించారు. పోలేరమ్మ తిరునాల సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల పిలుపు మేరకు ఆమె పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని లక్ష్మిరెడ్డి నివాసంలో విందు ఆరగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముడమాల భాలముని రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, స్థానిక మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ


అల్పాహార ప్యాకెట్ పంపిణీ చేస్తున్న సభ్యులు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని శివాలయం వీధి, పాత మార్కెట్, మైదుకూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని యాచకులకు శ్రీపాద వల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో అల్పాహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. దత్తాత్రేయస్వామి జన్మ నక్షత్ర పర్వదినం సందర్భంగా అల్పా హారం పంపిణీ చేసినట్లు సేవాసంఘం ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీపాద వల్లభ సేవా సంఘం సభ్యులు జయచంద్ర, బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీల్లో పాల్గొన్న ఎడ్లు

అట్లూరు : మండల పరిధిలోని రెడ్డిపల్లి పోలేరమ్మ తిరునాల సందర్భంగా సోమవారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ బండ లాగుడు పోటీలలో ఆరు జతలు ఎడ్లు పాల్గొన్నాయి. అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన కె.రమేష్ ఎడ్లకు మొదటి బహుమతి రూ.80 వేలు, రెండవ బహుమతి కడప జిల్లా చౌటపల్లికి చెందిన మార్తాల చంద్రోబుల్‌రెడ్డి రూ.60 వేలు, మార్తాల చంద్రఓబుల్‌రెడ్డికి చెందిన రెండవ జత ఎడ్లు మూడవ బహుమతి రూ.40 వేలు, అనంతపురం గార్లదిన్నెకు చెందిన కె.రామాంజనేయులు ఎడ్లు నాల్గవ బహుమతి రూ.20 వేలు, అనంతపురం జిల్లా మెడిమకలపల్లికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డి ఎడ్లు ఐదవ బహుమతి రూ.10 వేలు, వైస్సార్ జిల్లా రంగోరిపల్లికి చెందిన మహిదర్‌రెడ్డి ఎడ్లు రూ.5 వేలు గెలుచుకున్నాయి.

నేడు ఆలయ భూముల వేలంపాట

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు గ్రామంలోని సోమేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి 178.59 ఎకరాల భూములను కౌలుకు ఇచ్చేందుకు ఈ నెల 18న మంగళవారం ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామచంద్రాచార్యులు సోమవారం చో ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఒక్కొక్కరు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

అన్న ప్రసాదం వితరణ


భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబుల్‌రెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ హరిత, కుమారుడు ప్రణవ్, కుమార్తె సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్‌సమావేశం

జమ్మలమడుగు : మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రమోద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన నిర్వహిస్తారని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరూ తప్పక హాజరు కావాలన్నారు.

ప్రవక్త మార్గం.. అనుసరణీయం

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రవక్త చూపిన మార్గం అనుసరణీయమని ఇమాం మేరాజ్ రజా పేర్కొన్నారు. కొత్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానం, పట్టణంలోని పలు ప్రాంతాలు, ఇతర గ్రామాల్లో బక్రీద్ పండుగను పురస్కరించుకుని సోమవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా చూపిన సన్మార్గంలో నడవాలని, చెడు వ్యసనాలను, గుణాలను వదిలివేయాలని తెలిపారు. త్యాగానికి చిహ్నంగా ఈ పండగ నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీ ఇనాయతుల్లా, ఇలియాస్ ఖురేషి, ఇలియాస్, బాష, మత పెద్దలు పాల్గొన్నారు. సినీనటుడు దావూద్ పాల్గొని ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

తోచినంత దానం చేయాలి

రాజుపాళెం : పేదలకు తోచినంత దానం చేయాలని మత గురువు అన్వర్ బాషా పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

బద్వేలు అర్బన్ : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని మతగురువు ముఫ్తి అబ్దుల్ హాదీమౌలానా పేర్కొన్నారు. పట్టణంలోని ముస్లీం సోదరులు సోమవారం బక్రీదు పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక


ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న ఇమాం మేరాజ్‌రజా

సిద్ధవటంరోడ్డులోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనానంతరం మతగురువు ముఫ్తి అబ్దుల్‌హాదీ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే పండుగలలో బక్రీద్‌కు ప్రత్యేక స్థానం ఉందని, మానవాళికి ఉత్తమ మార్గాన్ని చూపించేందుకు దైవం నియమించిన ప్రవక్తలో హజరత్ ఇబ్రహీం ముఖ్యులని, దైవంపట్ల ఆయన చూపిన త్యాగాన్ని మానవాళికి తెలిపేది బక్రీదు అని, అల్లాహ్‌పై పూర్తి విశ్వాసంతో ఉండాలని, అల్లాహ్ ఆదేశిస్తే ఎంతటి గొప్ప త్యాగానికైనా సిద్ధపడాలని ఈ పండుగ తెలుపుతుందని బక్రీదు యొక్క పవిత్రతను గూర్చి వివరించారు. ముస్లీం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనలకు వచ్చిన ముస్లిం సోదరులకు మాస్క్ కమిటీ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం కల్పించారు. ఈద్గా వద్ద బద్వేలు అర్బన్ సీఐ పి.యుగంధర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాచాయపేటలో...

గోపవరం : మండల పరిధిలోని రాచాయపేటలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లీం సోదరులు సోమవారం గ్రామంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్న, పెద్ద తేడా


ప్రొద్దుటూరులో ముస్లింల ప్రార్థనలు

లేకుండా ఈద్గాకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మతగురువు గౌస్ మోహద్దీన్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, ప్రతి ఒక్కరూ ఎదుటివారి కష్టాలను తమ కష్టాలుగా భావించి ఆదుకోవాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు

కాశినాయన : బక్రీద్ పండుగను సోమవారం మండల పరిధిలోని ముస్లీంలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నరసాపురం గ్రామంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతగురువు మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ రోజు ప్రతి ముస్లీం దానధర్మాలు చేయాలని కోరారు. అనంతరం ముస్లీంలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈద్గాలో.. నమాజు

మైదుకూరు : మైదుకూరులో సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను నిర్వహించారు. బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రులతో కలిసి పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. స్థానిక న్యాందాల రోడ్డులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు ప్రవచనాలు వినిపించారు. ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

చాపాడు మండలంలో..

చాపాడు : మండల వ్యాప్తంగా సోమవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. మండలంలోని చాపాడు, అల్లాడుపల్లె, రాజుపాళెం, ఖాదర్‌పల్లె, గుంతచీపాడు, అన్నవరం, మడూరు, తిమ్మాయపల్లె, పెద్దగురువళూరు, కేతవరం, వెదురూరు గ్రామాలలోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగ నిరతిని వ్యాప్తింపజేయటమే బక్రీద్ ఉద్దేశ్యమని, అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమైనదని ఆయా గ్రామాలలోని మత గురువులు బక్రీద్ పండుగ ఉద్దేశ్యాన్ని గురించి వివరించారు.


కార్యక్రమంలో సినీనటుడు దావూద్

ఖాజీపేటలో..

ఖాజీపేట : ముస్లింలు భక్తి శ్రద్ధలతో బక్రీద్‌ను జరుపుకున్నారు.టీచర్స్‌కాలనీలోని ఈద్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్ద బక్రీద్ పండుగ మొక్క గొప్పతనం గురించి వివరించారు. ప్రవక్త భోదనలు వినిపించారు.

దుంపగట్టులో ప్రార్థనలు

దుంపలగట్టు గ్రామంలోని ఈద్గ వద్ద దుంపలగట్టు, చెమ్ముళ్లపల్లెకు చెందిన ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ఏపీఎస్ఆర్టీసీ కడప మాజీ జోనల్ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొని అందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.


మైదుకూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


రాచాయపేటలోని ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు


నరసాపురంలోని ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు


రాజుపాళెం మసీదు వద్ద మత సందేశం వింటున్న ముస్లిం సోదరులు


చాపాడు ఈద్గాలో బక్రీద్ ప్రార్థనల్లో ముస్లింలు


ఖాజీపేట : దుంపలగట్టు ఈద్గ వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

ఆర్జేడీపై అవినీతి ఆరోపణలు తగవు

ప్రొద్దుటూరు : జిల్లా ప్రాంతీయ సంయుక్త విద్యాశాఖాధికారి (ఆర్‌జేడీ) రాఘవరెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడం తగదని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో పీఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు, ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, ఏఐఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ అధ్యక్షుడు గద్దం నరసింహులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆర్జేడీపై నిందారోపణలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లో డీఈఓగా రాఘవరెడ్డి పనిచేసినప్పుడు ఎంపీ లెటర్ ప్యాడ్ తెచ్చుకొని కొందరు ఉద్యోగం కావాలని ప్రయత్నిస్తే.. నిజాయితీగా ఆయన వారిని జైలుకు పంపారన్నారు. వృత్తి ధర్మంలో భాగంగా


మాట్లాడుతున్న విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు

ఉపాధ్యాయులను గాడిలో పెట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కృషి చేస్తున్నారన్నారు. అలాంటి ఆర్జేడీపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేయడం శోచనీయమని తెలిపారు. నిజాయితీ పరులైన అధికారులు సక్రమంగా పని చేసుకునేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పుల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటా

పెండ్లిమర్రి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆపార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పతున్నారు. దాడులకు భయపడవద్దు. పార్టీ, నేను ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సోగాల్‌పల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనువాసులు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. టీడీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను అందరు కలిసికట్టుగా ఉండి ధైర్యంగా ఎదుర్కొందామన్నారు. ఎదైన సమస్య వస్తే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. శ్రీనువాసులు కుటుంబ సభ్యులపై జరిగిన దాడి గురించి వారిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్: ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ డిమాండ్ చేశారు. కడప పీడీఎస్‌యూ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వెంపల్లిలోని ఓ కార్పొరేట్ కళాశాల యాజమాన్యం నకిలీ డ్యాక్యుమెంట్‌తో అనుమతులు సాధించారని, ఉన్నతాధికారులను పంపి విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఘ్నేష్, మనోజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యంత్ర సాయం

కొన్నేళ్ల క్రితం వ్యవసాయం శారీరక శ్రమ ఆధారంగా నడిచింది. ప్రస్తుతం ప్రతి విభాగంలో యంత్ర పరికరాల వినియోగం పెరిగింది. సాంకేతికత విస్తరిస్తుండటంతో రైతులకు చేతి కష్టం తగ్గించేలా యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ముందుగా ట్రాక్టర్లు.. అనంతరం వరికోత, మినుము, పెసర, కొర్ర, వేరుశనగ, కుసుమ దిగ బడుల నూర్పిడికి అవసరమైన యంత్రాలు వచ్చాయి. పంటలపై పురుగు మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్, పశుగ్రాసాన్ని కట్ట కట్టే యంత్రాలు ప్రవేశ పెట్టారు. యంత్ర సాయం రావడంతో పంటల సాగు సులభతరం అవుతోందని రైతులు చెబుతున్నారు.

– రాజుపాళెం


కొర్ర పంటపై డ్రోన్‌తో పురుగుమందు పిచికారీ చేస్తున్న దృశ్యం


మినుము పంటను నూర్పిడి చేసే యంత్రం


ట్రాక్టర్‌తో జొన్న విత్తనం సాగు యంత్రం


పశుగ్రాసాన్ని కట్టలు కడుతున్న యంత్రం

ఉపాధితో రహదారుల అభివృద్ధి

ఉపాధి పనులతో రహదారులు అభివృద్ధి చెందాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కుంటలు, పంట కాలువలు, ఉప కాలువలు, చెక్‌డ్యాంలు, ఫారంపాండ్లలో పూడికతీత పనులు చేపట్టారు. రహదారుల్లో కంపచెట్లు ఇలా తొలగిస్తున్నారు.

– రాజుపాళెం


కాలువ కట్ట వెంబడి పెరిగిన కంపచెట్లు (నాడు)


కంప తొలగించిన అనంతరం పరిశుభ్రంగా ఉన్న రహదారి (నేడు)

ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు : జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక గీతాశ్రమంలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సమావేశంలో ప్రొద్దుటూరు నగర నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. భాగ్ కన్వీనర్‌గా శరణ్, నగర కార్యదర్శిగా శివనారాయణ, నగర సహాయ కార్యదర్శులుగా శివాజీ, అభినయ్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా సంతోష్, సుదర్శన్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సాహైల్, హాస్టల్ కన్వీనర్‌గా శ్రవణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ మధ్యాహ్న భోజన


ఎన్నికైన కమిటీ సభ్యులు

పథకం అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కో ఆర్డినేటర్ గౌరీశంకర్, ఏఓ పృథ్వీ నారాయణ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.